## వీరులారా వందనం..!



- అమరుల త్యాగం మరువలేనిది
- అమరుల త్యాగాలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయి
- అమరుల ఆశయ సాధన దిశగా మనమంతా కృషి చేయాలి
- ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ
- ప్రగతి మైదానంలో అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళి

# అమరుల త్యాగఫలం

# ప్రత్యేక తెలంగాణ

- అమరుల త్యాగాలు మారువలేనివి...
- ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది
- అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- అమరుల త్యాగాలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయి
- అమరుల ఆశయ సాధన దిశగా మనమంతా కృషి చేయాలి
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు





**శామ్, జూన్22(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా గురువారం ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. పూల మాలలు వేసి వారి త్యాగాలను మననం చేసుకున్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి, మలి దశ ఉద్యమాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా అనేక మంది త్యాగధనులు ఉద్యమంలో పాల్గొన్నారని, వారి త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని ఆయన అన్నారు. 1969లో ఉవ్వెత్తున వచ్చిన ప్రజా ఉద్యమం తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్ష ప్రజలలో ఉన్నప్పటికీ, దానికి ఒక వేదిక కల్పించి 2001 లో ఉద్యమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని, 14 ఏళ్లపాటు శాంతియుతంగా ఉద్యమ పందాతో ముందుకు తీసుకొని వెళ్లారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దాదాపు 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అయ్యారని, ఎందరో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానం చేసుకున్నారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర శాశ్వతంగా నిలిచిపోతుందని విప్ పేర్కొన్నారు. అమరుల త్యాగంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని రంగాలలో దేశానికి ఆదర్శంగా నేడు మన రాష్ట్రం. ముందంజలో ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 2వ తేదీ నుండి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు.పాల్గొని విజయవంతం చేసారని వారందరికిమనస్ఫూర్తిగా నమస్కారాలు తెలుపుతున్నానని చెప్పారు. అన్ని శాఖల సిబ్బంది గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటిస్తూ చక్కగా నిర్వహించారని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ఏర్పాటు తదుపరి వచ్చిన మార్పులను వివరిస్తూ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కున్నామని ఆయన తెలిపారు. అమరుల ఆశయాల సాధన దిశగా మనమంతా కృషి చేయాలని, వారి ఆశయాలను నిరంతరం గుర్తు చేసుకుంటూ ఆ దిశగా రాష్ట్ర ప్రయాణం జరగాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ ఆకాంక్షలను, అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ అద్భుత పాలన సాగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 14 సంవత్సరాల పాటు సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారని చెప్పారు. రాష్ట్ర సాధనలో మహనీయులు అందించిన సహాయ, సహకారాలు, స్ఫూర్తితో సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమ



వేడిని ఢిల్లీకి తాకే విధంగా పోరాడారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు నిప్పు కనికల్లాగా పాల్గొని పోరాడారని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అర్పించారని, ఒంటిపై నిప్పుతో కాలుతున్నప్పటికీ శ్రీకాంతాచారి జై తెలంగాణ నినాదం పలికారని చెప్పారు. పాల్వంచలో ఉద్యమ ప్రారంభమైన రోజులను ఆయన గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగఫలం అని, అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని, వీరి త్యాగాలను మనం నిరంతరం స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు ఐకమత్యంతో కృషి చేయాలని ఆయన తెలిపారు. అనంతరం అమరవీరుల కుటుంబాల వారిని ఘనంగా సన్మానించారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ నుండి ప్రారంభమైన అవతరణ ఉత్సవాలను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేశారని, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ చైతన్యవంతం చేశారని పాత్రికేయులు సందర్భంగా అభినందించారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో కార్యక్రమాలను దిగ్విజయం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్పి డా వినీత్, జడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్ రావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరులారా వందనం..!

- అమరుల త్యాగం మరువలేనిది
- అమరుల త్యాగాలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయి
- అమరుల ఆశయ సాధన దిశగా మనమంతా కృషి చేయాలి
- ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ
- ప్రగతి మైదానంలో అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళి



**శామ్, జూన్22(కెరటం ప్రతినిధి)**

అమరుల త్యాగం మరువలేనిది, అమరుల త్యాగాలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయయని, అమరుల ఆశయ సాధన దిశగా మనమంతా కృషి చేయాలని ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులను స్మరిస్తూ ప్రగతిమైదానంలోని అమరవీరుల స్తూపం వద్ద ఎంపీటీసీలతో కలిసి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అమరవీరుల కుటుంబాలకు సరైన రీతిలో గుర్తింపు సముచిత స్థానం కల్పించిన ఘనత మన తెలంగాణ బాపూజీ సిఎం కేసీఆర్ అని, తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మకి ఎమ్మెల్సీ ఇచ్చినందుకు సిఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు. తొలి, మలి దశ ఉద్యమాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా అనేక మంది త్యాగధనులు ఉద్యమంలో పాల్గొన్నారని, వారి త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందన్నారు. 1969లో ఉవ్వెత్తున వచ్చిన ప్రజా ఉద్యమం తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్ష ప్రజలలో ఉన్నప్పటికీ, దానికి ఒక వేదిక కల్పించి 2001లో ఉద్యమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని, 14 ఏళ్లపాటు శాంతియుతంగా ఉద్యమ పందాతో ముందుకు తీసుకొని వెళ్లారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దాదాపు 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అయ్యారని, ఎందరో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానం చేసుకున్నారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అమరుల త్యాగంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని రంగాలలో దేశానికి ఆదర్శంగా నేడు మన రాష్ట్రం. ముందంజలో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తరాల రామ్మూర్తి, భూక్యా స్వాతి,కొల్లు కొండలరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.





## వేముల భారతికి ప్రత్యేక ఆహ్వానం...

### అమరవీరుల స్మారక ప్రారంభోత్సవంలో పాల్గొన్న భారతి

**శామ్, జూన్22(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ అమరవీరుల జ్ఞాపకార్థం తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌కు సమీపంలో తెలంగాణ కోసం ఉద్యమంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు అర్పిస్తూ స్మారకాన్ని ఏర్పాటు చేసింది. ఈ స్మారకాన్ని ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దిశా ఉమెన్ అండ్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు వేముల భారతికి ఆహ్వానం అందగా హైదరాబాద్‌లో వున్న దిశ సభ్యులతో పాల్గొని తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించడం జరిగిందని వేముల భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ దిశా ప్రెసిడెంట్ రమ్య చౌదరి, సెక్రెటరీ పూజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 'దశాబ్ది' పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

- తెలంగాణ ప్రజానీకాన్ని మరోసారి మోసం చేస్తున్న కేసీఆర్
- దగా చేసిన కేసీఆర్‌ని రాజకీయ బొంద పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయి
- ఇంకో ఆరు నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యం
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- యం.జి రోడ్డు నుండి ఆర్‌డీవో ఆఫీస్ వరకు భారీ నిరసన ర్యాలీ
- రావణ సూరీడు ఆకారంలో ఉన్న సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



**శామ్, జూన్22(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని, తెలంగాణ ప్రజానీకాన్ని మరోసారి సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని, దగా చేసిన కేసీఆర్‌ని రాజకీయ బొంద పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని, ఇంకో ఆరు నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధిలో గల రైల్వే స్టేషన్ నుండి మొదలై యం.జి రోడ్డు నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో భారీ ర్యాలీతో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ,దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రజానీకాన్ని మరోసారి మోసం చేస్తున్న ఈ బి.ఆర్.ఎస్ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు భారీ జన సందోహంతో బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ముందు కేసీఆర్ 10 తలల రావణ సూరీడు దిష్టిబొమ్మ దహనం చేశారు. తదుపరి ఆర్‌డీవో ఆఫీస్ వరకు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇంచార్జ్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ కేసీఆర్ చెప్పింది ఒకటి చేసేది ఒకటి అని, ఇచ్చిన ఒక్క మాట కూడా నిలబెట్టుకొని చాతకని ముఖ్యమంత్రి దశాబ్ది వేడుకల పేరిట ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులతో బాధ పడుతుంటే దగ మాటలతో మోసం చేస్తూనే ఉన్నాడని, ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకున్నవా అని ప్రశ్నించారు. కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజ్ రీయంబర్స్ మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణ మాఫీ, 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు, వీటిలో ఒక్క హామీ అయిన నెరవేర్చవా? అని ప్రశ్నించారు. దగా చేసిన కేసీఆర్‌ని రాజకీయ బొంద పెట్టే రోజులు అతి దగ్గరలో ఉన్నాయని, పేద బడుగు బల హిన వర్గాలకు సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, ఇంకో ఆరు నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యం అని, అన్నీ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియూసీ నాయకులు జెలిల్, త్యాగరాజన్, ఆల్బర్ట్, కాలం నాగభూషణం, సైమన్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, పాల్వంచ మైనార్టీ పట్టణ అధ్యక్షులు చంద్ పాషా, ఎల్‌డీఎం అశ్వారావుపేట కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అధ్యక్షులు మతిన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చావా వీరయ్య చౌదరి, దన్ బాద్ సునీల్, సారంగా ఫణి, సుబ్బా రెడ్డి, కలిపాక సత్యనారాయణ, ఫైజుద్దిన్, చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు జేరిన, యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, జక్కుల శ్రీనివాస్, గడ్డిగుట్ట నరేష్, బట్టు గణేష్, కుషాల్, గురజాల సీతయ్య, పెద్దమల్లు నాగేశ్వరావు, అరిఫ్ పాషా, నిమ్మల గూడెం వీరస్వామి, రాజు, మన్నే శ్రీనివాస్, రాముర్తి, పాత కొత్తగూడెం రాజు, మన్ సింగ్, సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ షఫీ, పాల్వంచ పట్టణ బీసీ సెల్ నాయకులు లోగాని మురళి, అనిశెట్టిపల్లి ఏరిశాల రమేష్, శ్రీకాంత్, రేవంత్ యువ సేన అధ్యక్షులు వనపాకుల రాంబాబు, మొద్దు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.